నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం
బాపట్ల
సోమవారం | 12 మే 2025





# అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలి

నగర సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ -1 వద్ద ఫుడ్ కోర్టు, పార్కుకు ప్రణాళికలు

దక్షిణ బైపాస్‌లో రూ.70 లక్షలతో సెంటర్ డివైడర్ పనులకు శంకుస్థాపన

46వ డివిజన్‌లో సీసీ డ్రైన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్

8 లో...



4,5 లో...

# నా ప్రయాణం నా ప్రాణం ప్రజలతోనే...

నాపై బీసీలు చూపుతున్న ప్రేమ మరువలేనిది

సాంకేతికంగా ఓడినా నైతిక విజయం మనదే

గొట్టిపాటి లక్ష్మికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు

దర్శిలో అంబరాన్నంటిన సంబరాలు

అట్టహాసంగా డాక్టర్ లక్ష్మి జన్మదిన వేడుకలు



8 లో...



# పార్టీ విధేయులకు పట్టం

ప్రకాశం జిల్లాలో ఇద్దరికి నామినేటెడ్ పదవులు

జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్‌గా శ్యామల కాశిరెడ్డి

జిల్లా పిడిసిసి బ్యాంకు ఛైర్మన్‌గా డా. కామేపల్లి సీతారామయ్య


ఎమ్మెల్యే దామచర్లను కలిసి కృతజ్ఞతలు తెలిపిన డా. సీతారామయ్య

ఎమ్మెల్యే ఉగ్రను కలిసి కృతజ్ఞతలు తెలిపిన శ్యామల కాశిరెడ్డి




సూర్య నేటి దినపత్రిక www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## నేటి నుంచి శ్రీ గుండి పార్వతీ అమ్మవారి తిరునాళ్ళ



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలులో ని రుద్ర భూమిలో వెలసియున్న శ్రీ గుండీ పార్వతి అమ్మవారి దేవాలయ నిర్మాణ పదవ వార్షికోత్సవం సోమ వారం,మంగళవారాలలో జరుగుతాయని శ్రీ గుండి పార్వతి అమ్మవారి సేవా కాపు సంఘం సభ్యులు, మరియు యర్రంశెట్టి కరుణ శ్రీనివాస రావులు ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం ఉదయం అమ్మవారికి అభిషేకాలు,ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కుంకుమ పూజ జరుగుతుందన్నారు. మధ్యాహ్నం అమ్మవారికి మొక్కుబడులు,పసుపు బళ్ల ఊరేగింపు నిర్వహిస్తారన్నారు. మంగళవారం ఉదయం అమ్మవారికి చద్ది నైవేద్యాలు,మధ్యాహ్నం పసుపు బండ్లతో గ్రామోత్సవం, సాయంత్రం విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రభలు గుడి దగ్గర ఏర్పాటు చేయబడతాయన్నారు.ఈ రెండు రోజుల కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాల్సిందిగా వారు కోరారు.

## పోలీస్‌స్టేషన్లో రైల్వే ఉద్యోగిపై పోలీసుల దాడి



బాపట్ల రూరల్, మేజర్ న్యూస్: బాపట్ల మండలం వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్లో ఆవుల వాసు అనే యువకుడిపై పోలీసులు దాడి చేశారని బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. వాసు తెలిపిన వివరాల మేరకు స్టువర్ట్ పురం గ్రామంలో తన ఇంటి పక్కన ఉన్న పోల అవినాష్, గుత్తి రాజా, దారిలో అడ్డాలు పెడుతున్నారని మేము ఎలా వెళ్లాలి అని అడిగినందుకు దాడి చేసి అతనిపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని తెలిపారు. వెదుళ్ళపల్లి పోలీస్ సిబ్బంది వాసుని పిలిపించి విచక్షణారహితంగా కాళ్లతో గుండెల మీద గుద్దారని అస్వస్థకు గురైన వాసు ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. న్యాయం చేయాల్సిన పోలీసులే దాడి చేయడం పట్ల విచారణ వ్యక్తం చేశాడు. ఈ ఘటనపై సోమవారం పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న పిజిఆర్ఎస్ లో పోలీస్ సిబ్బందిపై ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపాడు.

## కన్నుల పండువగా లక్ష్మీనరసింహస్వామి జయంతి



అద్దంకి, మేజర్‌న్యూస్: ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో శాంతి కళ్యాణం శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారి జయంతి వేడుకలు ఆదివారం కన్నుల పండువగా జరిగాయి. ఉదయాన్నే స్వామి వారి మూలవిరాట్ కు పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక అలంకరణ చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అర్చకులు భాగవతుల నరసింహాచార్యులు, కొండమాచార్యుల నేతృత్వంలో శాంతికళ్యాణ మహోత్సవం శాస్త్రబద్ధంగా నిర్వహించారు. కంకణధారణ నుంచి తలంబ్రాల వరకు ప్రతిఘట్టాన్ని విపులీకరిస్తూ భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాసరావు పర్యవేక్షించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

## వెల్లటూరు గ్రామ దేవత తిరునాళ్ళ మహోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల గ్రామమైన వెల్లటూరు లోని గ్రామ దేవతలు శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ,కట్లమ్మ, మహాలక్ష్మి అమ్మవార్ల తిరునాళ్ళ మహోత్సవంలో భాగంగా ఆదివారం రోజున పావన నదీస్నానం నిర్వహించారు.ఈ సందర్భంగా అక్కడికి విచ్చేసిన భక్తులకు, వెల్లటూరు గ్రామంలోని వేములపల్లి రవికిరణ్ మిత్రబృందం ఆధ్వర్యంలో భోజన వసతి మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బొజ్జా రవి(గ్రామ సర్పంచ్),కాట్రగడ్డ గోపాల్,వాకా సీతారామయ్య,చవ్వాకుల బ్రదర్స్,శేఖర్,సుబ్బయ్య, నాగేశ్వరరావు,వెంకటరత్నం, బుల్లి,వినీత్, రాజు, దిలీప్,నర్సింగ్,అశోక్, రఘు,శ్రావణ,అజయ్,రాఘవ, కుమార్, నాగరాజు,నాగశ్రీను,శ్రీకాంత్,ప్రసాద్,కళ్యాణ్,పఠాన్ షంషు తదితరులు పాల్గొన్నారు.

# సింగరకొండలో గొట్టిపాటి లక్ష్మి దంపతులు పూజలు





అద్దంకి, మేజర్‌న్యూస్: శింగరకొండ ప్రసన్నాం జనేయస్వామి ఆలయంలో ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు వంగల హరిశంక రావధాని, ప్రధాన అర్చకులు లక్ష్మీనారాయణ, అర్చకులు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆశీర్వచనం అనంతరం తీర్థప్రసాదాలు అందించారు. సహాయ కమిషనర్ ఎం. తిమ్మానాయుడు స్వామి వారి చిత్రపటాన్ని డాక్టర్ లక్ష్మి దంపతులకు అందించారు. ఈనెల 19న ఆలయప్రాంగణంలో జరగనున్న కుంభాభిషేకానికి సంబంధించిన ఆహ్వానపత్రాన్ని కూడా అందించారు. ఆమె వెంట దర్శి నియోజకవర్గ తెదేపా నేతలు ఉన్నారు.

## విద్యార్థులందరూ ఉన్నత చదువులు అభ్యసించాలి: నర్రా



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: 2025వ సంవత్సరంలో జరిగిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యంత ప్రతిభ ప్రదర్శించిన యాదవ సామాజిక సంఘంలో 550 పైబడి మార్కులు సాధించిన విద్యార్థులకు శనివారం రాత్రి మండల కేంద్రం నిజాంపట్నం యాదవ పాలెం ఆధ్వర్యంలో అభినందన సభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ పదవ తరగతిలో 550 మార్కులు సాధించడం గర్వకారణం అన్నారు. విద్యార్థులందరూ క్రమశిక్షణ పాటించి ఉన్నత శిఖరాలను అవరోధించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా కోదండ రామాలయం పరిధిలోని 550 పైబడి మార్కులు సాధించిన గంగుల దేవి శ, దొంతిబోయిన రూపేష్, దొంతిబోయిన వెంకట నన్నూరమ్మ, మువ్వ శివ వీరకుమార్, కుర్రా తన్మయి శ్రీ, మరకా మురారి, కుర్రా తేజ సాయి లను సత్కరించి మెమేంటో, మెడల్, ప్రైజ్ మణీని అందించారు. అంతేకాక జడ్పిటిసి సభ్యులు నర్రా సుబ్బయ్య తన సొంత నిధులతో నిజాంపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి 585 మార్కులు సాధించిన మండలంలో మొదటి స్థానం సాధించిన దొంతిబోయిన నన్నూరమ్మకు రూ 5 వేల రూపాయలు మరియు మిగిలిన ఆరుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున నగదును సుబ్బయ్య అందజేశారు. ఈ కార్యక్రమానికి గంగుల రమేష్ వహించగా అధ్యక్షత వహించగా దెబ్బకూటి హరిబాబు (ఉపాధ్యాయులు) వ్యాఖ్యాతగా వ్యవహరించారు. కార్యక్రమంలో మాజీ సొసైటీ అధ్యక్షులు మరక శ్రీనివాసరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు మైలా నరేష్ యాదవ్, పంచాయితీ మాజీ ప్రెసిడెంట్ నర్రా నాగేశ్వర రావు, బీసీ సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షులు పచ్చ పట్ల గంగరాజు, సాగునీటి సంఘాల అధ్యక్షులు నక్కల పౌలు రాజు, ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ సభ్యులు దబ్బకూటి వెంకట బొట్లు, మరియు పెద్దలు పాల్గొన్నారు.

## మురళినాయక్‌కు నివాళులర్పించిన గ్రామస్తులు





చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని ఆరుంబాక పంచాయతీ కామినేని వారి పాలెం గ్రామంలో గ్రామ ప్రజలు ఇటీవల పాకిస్తాన్ తో జరిగిన యుద్ధంలో మరణించిన మురళి నాయక్ కు నివాళులు అర్పించి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఆపరేషన్ సిందూర్ జయహో""""వీర జవాన్ మురళి నాయక్ అమర్ రహే" భారత్ మాతాకీ జై""అంటూ గ్రామంలోని వీధుల్లో భారత జాతీయ జెండాలను చేత పట్టుకుని, నినాదాలు చేశారు. ఫ్లెక్సీలతో మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తుడు గుర్రం మురళీమోహన్ మాట్లాడుతూ ఇప్పటికే పాకిస్తాన్ మూడు యుద్ధాల్లో భారత్ తో ఓడిపోయిన ఇంకా బుద్ధి రాలేదని , ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న అందుకు తగిన గుణపాఠం నేర్చుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస రావు, పిట నాగరాజు, బొలగని రామారావు, పీతాశ్రీనివాసరావు, కామినేని పెదనాంచారయ్య. బోలగాని శ్రీనివాసరావు. కామినేని మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో మదర్స్‌డే వేడుకలు




అద్దంకి, మేజర్‌న్యూస్: రోటరీక్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో రోటరీ పూర్వ అధ్యక్షులు హాజీ సయ్యద్ మౌలాలి సౌజన్యంతో ముస్లిం షాదీఖానా వద్ద అంతర్జాతీయ మాతృ మూర్తుల దినోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరుగురు మాతృ మూర్తులకు నూతన వస్త్రాలు, శాలువా, పూలదండలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, బిడ్డల సంరక్షణలో, వారి పురోభివృద్ధిలో తల్లి పాత్ర ఎంతో ఉన్నతమైనదని, తల్లులను ప్రతి వారు గౌరవించి, వృధాప్యములో వారిని జాగ్రత్తగా చూసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చండూరి మురళీ సుధాకర రావు, ట్రెజరర్ మల్లాది శ్రీనివాసరావు, షేక్ మొహమ్మద్ రఫీ, డాక్టర్ దేవపాలన, పుట్టంరాజు శ్రీరామ చంద్ర మూర్తి, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, అద్దంకి లేవి ప్రసాద్, సంకా బాబు, అంజాద్ బాషా, జాగర్లమూడి శివ కుమారి, నర్రా శ్రీలక్ష్మి, కొల్లా భువనేశ్వరి, అలహరి హరి ప్రసాద్, కోట అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా ఆలయ ప్రతిష్ఠ

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మండలంలోని కుచ్చెళ్లపాడు గ్రామంలో వెంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం స్వామి వారి పున ప్రతిష్ట కార్యక్రమం ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు ఉదయం 6 గంటల 42 నిమిషాలకు విగ్రహ ప్రతిష్ట,ఆంజనేయ స్వామి మరియు నవగ్రహములు,ధ్వజ దండ బలిపీఠ యంత్ర విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించారు.వేద పండితులు శ్రీ పుత్తూరు సత్య నాగ మృత్యుంజయ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రవేత్తంగా యాగ శాలలో హెూమం నిర్వహించారు,కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు నక్కా ఆనందబాబు,మాజీ ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య,జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి,జనసేన పార్టీ రాష్ట్ర నాయకులు ఆమంచి సోములు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సోమరౌతు అనూరాధ తదితరులు హాజరై స్వామివారిని దర్శించుకు న్నారు.ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నసంతర్పణ నిర్వహించారు.కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు.

## రాతి ముఖమండపానికి రూ 1,00,116/- లు విరాళం



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం రైతు ముఖ మండప నిర్మాణానికి మండలంలోని బొమ్మనంపాడు గ్రామ సర్పంచ్ గోరంట్ల పద్మావతి శ్రీనివాస్ దంపతులు రూ 1,00,116/- లు విరాళాన్ని ఆలయ సహాయ కమిషనర్ తిమ్మానాయుడుకు ఆదివారం అందజేయగా, తగు రసీదును, స్వామి వారి ప్రసాదాన్ని దాతలకు ఆలయ కమిషనర్ అందజేశారు.

## నేడు అద్దంకిలో మంత్రి గొట్టిపాటి పర్యటన

అద్దంకి, మేజర్‌న్యూస్:విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అద్దంకి పట్టణంలో సోమవారం పర్యటించనున్నారు. ఉదయం 9 గంటలకు ఏడుగుండ్లపాడు వద్ద హర్షిని ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ మహిళా కళాశాల నూతన ప్రారంభోత్సవం అనంతరం మంత్రి అద్దంకి రానున్నారు. పట్టణంలోని శ్రీనగర్ వద్ద ఉదయం 10 గంటలకు వర్ణిక ఆర్థో స్కిన్ అండ్ ట్రామా కేర్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం 10:30 కి ఐదో వార్డులోనూ అనంతరం 19వ వార్డులను పర్యటించనున్నారని క్యాంప్ కార్యాలయ ప్రతినిధి ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. అనంతరం 11:30 కి పంగులూరు మండలం రామకూరు, సాయంత్రం మూడు గంటలకు ఐటీసీ ప్రతినిధులు, ప్రకాశం జిల్లా కలెక్టర్ తో సమీక్షా సమావేశంలో పాల్గొంటారని తెలిపారు.

సూర్య www.suryaa.com నేటి దినపత్రిక



# ఘనంగా భీమలింగేశ్వరస్వామి వారి కళ్యాణోత్సవం







పంగులూరు, మేజర్‌న్యూస్: మండల కేంద్రం పంగులూరు లో శ్రీ పార్వతీ సమేత భీమ లింగేశ్వర స్వామి 21 వ వార్షిక బ్రహ్మోత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఆదివారం స్వామివారికి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నిత్యోపాసన, బలిహరణ, గ్రామోత్సవం నిర్వహించారు. పలు రకాల ద్రవ్యాలతో భీమలింగేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిం చారు. పార్వతి అమ్మవారికి కుంకు మార్చన నిర్వహించారు. పలు రకాల పుష్పాలతో స్వామివారిని అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరిం చారు. ఓం నమశ్శివాయ అనే నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు ప్రతిధ్వనించాయి. అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు కారంచేటి సాంబశివరావు, చందలూరి సునీల్ శర్మ, ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఉత్సవ మూర్తులను గ్రామంలో గ్రామోత్సవం నిర్వహిం చారు. శ్రీ పార్వతీ సమేత భీమ లింగేశ్వర స్వామి దివ్య కళ్యాణం సందర్భంగా శైవాగమ పండితులు పి ఉదయభాస్కర శర్మ గారిచే నిర్వహిం చిన రాయబారం పలువురుని ఆకట్టు కుంది. అనం తరం పలువురు దంప తులు పీటలపై కూర్చొని స్వామివారి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహిం చారు. స్వామివారి కళ్యాణోత్సవాన్ని తిలకించడానికి భారీగా భక్తులు హాజరయ్యారు. అన ంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు భక్తులకు పంచిపెట్టారు. తిరుణాల సందర్భంగా విద్యుత్ అలంకరణతో దేవాలయాన్ని దేదీప్యమానంగా అలంకరించారు.



## గొట్టిపాటి విగ్రహానికి నివాళులర్పించిన గొట్టిపాటి లక్ష్మి

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ గొట్టిపాటి లక్ష్మి దర్శిలో తన పుట్టినరోజు వేడుకలకు హాజరయ్యేందుకు వెళుతూ మార్గమధ్యంలో పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో పౌరసరఫరాల శాఖ మంత్రిగా పనిచేసిన తన తాత స్వర్గీయ గొట్టిపాటి హనుమంతరావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆమె పుట్టినరోజు సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు సంతమాగులూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు పుట్ట వారి పాలెం సర్పంచ్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు సన్నె బోయిన గురు యాదవ్ కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు చేవూరు వాసిరెడ్డి అట్లా పెద్ద వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ సన్నిబోయిన ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైలం మల్లికార్జునస్వామిని దర్శించుకున్నమాజీ ఎమ్మెల్యే



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: శ్రీశైలం శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామిని శనివారం కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులు రెడ్డి ధర్మపత్ని మాజీ ఎంపీపీ నారాయణమ్మ , వారి తనయుడు, కోడలు డాక్టర్ ఉడుముల అశోక్ రెడ్డి, డాక్టర్ గీతిక రెడ్డి లు దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వివాహానికి హాజరైన గొట్టిపాటి హర్షవర్ధన్



పంగులూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కుమారుడు గొట్టిపాటి హర్షవర్ధన్ ఎనికపాటి వారి వివాహానికి హాజరయ్యారు. మండలంలోని తూర్పు కొప్పెరపాడు గ్రామ వాస్తవ్యులు ఎనికపాటి శ్రీనివాసరావు శ్రీమతి కల్యాణి దంపతుల కుమార్తె వివాహం మార్టూరు లోని దుర్గా మల్లేశ్వర స్వామి కళ్యాణ మండపంలో జరుగగా ఈ వివాహానికి యువ నేత గొట్టిపాటి హర్షవర్ధన్ హాజరై నూతన వధూవరులు చి.ల.సౌ:-పూజిత ,చి:- శివ సాయి'లకు ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు . మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మండల నాయకులు రావూరి రమేష్, కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, పూనాటి రామాంజనేయులు (సింగర్), స్టాలిన్, గరిమిడి జగన్మోహన్రావు, వెంకట్రావు, మండలంలోని పలు గ్రామాల నాయకులు వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఓ అమరవీరుడా.. వెలకట్టలేని త్యాగం నీది



మార్కాపురం, మేజర్‌న్యూస్: పాకిస్తాన్ తో కొనసాగిన యుద్ధంలో అమరుడైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన జవాన్ మురళీ నాయక్ కు వైసీపీ మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి , వెంకట అన్న రాంబాబు మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ ఘన నివాళు లర్పించారు. మురళీ నాయక్ కుటుంబానికి వారి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లా డుతూ దేశం కోసం మురళీ నాయక్ చేసిన ప్రాణ త్యాగం వెలకట్టలేనిది అని ఆయన పేర్కొన్నారు. కోట్లాది భారతీయుల్లో దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీర జవాన్ గా మురళీ నాయక్ స్థానం సంపాధించారని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. మురళీ నాయక్ వంటి వీర జవాన్ల ఆత్మస్థైర్యానికి భయపడిన పాకిస్తాన్ మన దేశం ముందు కాళ్లబేరానికి వచ్చిందన్నారు. మురళీ నాయక్ వంటి వీర జవాన్ల వల్లే నేడు భారతదేశం మన శత్రుదేశమైన పాకిస్తాన్ పై పైచెయ్యి సాధించి ందన్నారు. ఏమిచ్చిన మురళీ నాయక్ త్యాగా న్ని ఆయన రుణాన్ని ఈ దేశం తీర్చుకోలే దన్నారు. ఎవరూ తీర్చలేని రుణం యావత్తు దేశానికి ఇచ్చి మురళీ నాయక్ అమరుడై య్యారని ఆయన కొనియాడ్డారు. నేటి దేశ యువతకు మురళీ నాయక్ స్ఫూర్తిగా మారా రని సయ్యద్ గౌస్ మోహిద్దీన్ పేర్కొన్నారు.

# నేడు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా



సూర్య ప్రతినిధి బాపట్ల: జిల్లాలోని ఐటిఐ కోర్సుల్లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళ బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం నిజాంపట్నం మండలంలోని ఐటిఐ ప్రభుత్వ కళాశాలలో నేడు నిర్వహించునున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు అప్రెంటిస్ అడ్వైజర్, కళాశాల ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్ బాబు. 12-05-2025 న ఉదయం గం. 10.00 నుండి సాయంత్రం గం. 05.00 ల వరకు జరగనున్న ఈ మేళాలో ప్రముఖ కంపెనీలైన ఎస్.ఆర్.యం-మంగళగిరి, ఎన్ఎస్ఎల్ – చందోల్, మరికొన్ని కంపెనీలతో పాటు రాష్ట్రంలోని ప్రముఖ కంపెనీ డైకెన్-శ్రీసిటీ తడ, యాజమాన్యాలు హాజరై ఈ మేళాలో ఐ టి ఐ పాసైన అభ్యర్థుల ను అప్రెంటీస్ శిక్షణ కొరకు ఎంపిక చేసుకొ నెదరు అయా కంపెనీల పారిశ్రా మికవేత్తలు ఈ మేళ నందు పాల్గొని వారి కంపె నీల యొక్క ప్రాము ఖ్యతను తెలియపరుస్తారు ఎం పికైన అభ్యర్థులకు ప్రభుత్వ నిభంధనల మేరకు శిక్షణాభ్రుతి చెల్లించెదరని తెలిపారు. కావున ఐటిఐ పాసైన అభ్యర్థులందరూ https://www.apprenticeshipindia.gov.in% అను పోర్టల్ నందు రిజిస్టర్ చేసుకొని బయోడేటా, ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో, జిరాక్స్ 2 కాపీలతో ఈ మేళాలో పాల్గొని అప్రెం టిస్ అవకా శాలను సద్విని యోగపరుచుకో వాలని తెలియజే శారు. వివరముల కొరకు అప్రెంటిషిప్ అడ్వైజర్, 9849479524 సంప్రదించగలరు అని తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం వెదుళ్ళపల్లి గ్రామం గవిని వారి పాలెం రోడ్డు లో కుందేరు వాగు దగ్గర ప్రహరీ గోడకు ఆనుకుని సుమారు 50 సంవత్సరాలు పైబడిన వయసు కలిగిన గుర్తుతెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడని చేతిలో పురుగుల మందు డబ్బా కలిగి ఉందని. ఆత్మహత్య చేసుకుని ఉండచ్చని స్థానికులు వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా వెంటనే స్పందించి వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజ్ సంఘటన స్థలానికి చేరుకొని వీఆర్వో సత్యనారాయణ తో కలిసి మృతదేహాన్ని పరిశీలించారు. ఆ వ్యక్తి వద్ద ఎటువంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తు తెలియని వ్యక్తిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. పంచనామాలు నిమిత్తం మృతదేహాన్ని బాపట్ల ఏరియా వైద్యశాల శవ పరీక్ష గదిలో భద్రపరిచారు.సదరు వ్యక్తి ఆచూకీ తెలిసినవారు వెదుళ్ళపల్లి ఎస్సై భాగ్యరాజ్ 9440900869, వెదుళ్ళపల్లి విఆర్ఓ సత్యనారాయణ 9908403100 నెంబర్లకు సమాచారం అందించాలని కోరారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



కర్లపాలెం, మేజర్‌న్యూస్. కర్లపాలెం మండలం చింతాయపాలెం హైస్కూల్ లో పదవ తరగతి 1996 - 97 బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అందరు ఆత్మీయంగా కలసి ఆద్యంతం ఉల్లాసంగా ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 70 మంది విద్యార్థులు పాల్గొని, 28 సంవత్సరాల తర్వాత తమ బాల్యపు మధురానుభూతులను గుర్తుచేసుకొని పులకరించారు. విద్యార్థులందరూ తమకు విద్యా బుద్ధులు నేర్పించిన గురువులను తలుచుకొని ఉద్వేగ భరితమయ్యారు. వివిధ రంగాలలో స్థిరపడినటువంటి వారి యొక్క విజయ గాథలు ఒకరితో ఒకరు పంచుకొని స్ఫూర్తి పొందారు. 160 మంది విద్యార్థుల అతి పెద్ద బ్యాచి తమదని గుర్తు చేసుకున్నారు. విద్యార్థులలో చాలామంది విద్య, వైద్య, సాంకేతిక, వ్యాపార, వ్యవసాయ రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించటం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో పదవ తరగతి పూర్తి చేసుకుని 30 వసంతాలు అయ్యే సందర్భంగా దానికి సంబంధించిన సంబరాలు మరింతమంది విద్యార్థులను సమీకరించి ఘనంగా చేయాలని నిర్ణయించారు.

## ఘనంగా గొట్టిపాటి లక్ష్మి జన్మదిన వేడుకలు



తాళ్లూరు, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాళ్లూరు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని గొట్టిపాటి లక్ష్మికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు క్లస్టర్ ఇంచార్జి రాచకొండ వెంకట్రావు గొట్టిపాటి లక్ష్మి పుట్టినరోజు సందర్భంగా ఆమె చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు పిన్నిక రమేష్ బాబు, యువ నాయకులు ఐ.శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, డానీ, పార్టీ నాయకులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.


## తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు




సంతమాగులూరు మేజర్ న్యూస్: దేశ సరిహద్దులు జరుగుతున్న పరిణామాల నేపథ్యంలో గత పది రోజులు నుండి నాలుగు రాష్ట్రాలకు కూడలిగా ఉన్న పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందు స్థానిక సీఐ కె వెంకటరావు ఆధ్వర్యంలో ఎస్సై మేదర మెట్ల పట్టాభి రామయ్య ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని క్షుణంగా పరిశీలించి విస్తృతంగా సోదాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో సిఐ వెంకట్రావు ఎస్సై పట్టాభి రామయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com











# నా ప్రయాణం.. నా ప్రాణం ప్రజలతోనే...

## నాపై బీసీలు చూపుతున్న ప్రేమ మరువలేనిది
## సాంకేతికంగా ఓడినా నైతిక విజయం మనదే
## గొట్టిపాటి లక్ష్మికి బ్రహ్మరథం పట్టిన ప్రజలు
## దర్శిలో అంబరాన్నంటిన సంబరాలు
## అట్టహాసంగా డాక్టర్ లక్ష్మి జన్మదిన వేడుకలు




దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలోని బీసీలు తనపై చూపుతున్న ప్రేమ ఆదరాభిమానాలు ఎన్నటికీ ఎప్పటికీ మర్చిపోలేనని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. దర్శి నియోజకవర్గంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జన్మదినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. వాడవాడలా డాక్టర్ లక్ష్మి జన్మదిన వేడుకలను తెలుగు తమ్ముళ్లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ నాపై అభిమానంతో తరలివచ్చిన నా కుటుంబ సభ్యులారా, పెద్దలారా, టిడిపి నాయకులారా, కార్యకర్తలారా, అభిమానులారా మీ అభిమానాన్ని నేనెప్పటికీ మర్చిపోను. తెలుగుదేశం కుటుంబ సభ్యులందరికీ పాదాభి వందనం చేస్తున్నానని అన్నారు. నేను ఈరోజు నా బర్త్‌డే జరుపుకోవడానికి రాలేదు, కేక్ కటింగ్ చేయడం నాకు పెద్దగా ఇష్టం ఉండదు. అయితే నేనొక విషయం చెప్పడానికి మాత్రం మీ ముందుకు వచ్చాను. నా ప్రయాణం దర్శి ప్రజానీకంతో ఏడాది పూర్తయింది. ఏడాదిలో మనం ఏం చేశాం, నన్ను మీరు ఎందుకు మీ కుటుంబ సభ్యురాలిగా చూస్తున్నారని చెప్పడానికి వచ్చాను. నన్ను ఎన్నికలకు ముందు స్థానికేతరాలని ప్రచారం చేశారు. స్థానికులం మేమని మిమ్మలను భ్రమల్లో పెట్టి కులమతాలు రెచ్చగొట్టి సాంకేతికంగా స్వల్ప తేడాతో గెలుపు చూయించుకున్నారు. అయితే కొన్ని గ్రామాలలో కులాలు రెచ్చగొట్టి నన్ను ఎన్నికల బూత్‌ల వద్ద అడ్డుకున్నారు. ఇప్పుడు అదే గ్రామాలలో ప్రజలు చెబుతున్నారు మేము తప్పు చేశాం, మేము ఓడిపోయాం, మిమ్మల్ని ఓడించాం, అభివృద్ధిని అడ్డుకున్నామని. మిమ్మల్ని అడ్డుకోవడం అంటే అభివృద్ధిని అడ్డుకోవడం అన్న విషయం మాకు ఈ ఏడాది ప్రయాణం లో అర్థమవుతుందని కొందరు ప్రజలు పశ్చాత్తాపం చూస్తున్నాను. ఇక్కడ గెలిచామని చెప్పుకునే వైసిపి నాయకులు కనీసం అసెంబ్లీకి వెళ్ళరు, వారికి ప్రజల సమస్యలు పట్టదు. ప్రజల కోసం, దర్శి అభివృద్ధి కోసం ఏమాత్రం పట్టించుకునేది లేదు ఇప్పటికీ వారిది అదే ధోరణి, కులాల మధ్య చిచ్చుపెట్టడం, వర్గాలను రెచ్చగొట్టడం, ఎక్కడ వివాదాలు ఉంటే అక్కడికి వెళ్లి రాజకీయ చిచ్చు పెట్టడం తప్ప అభివృద్ధి వైపు వారి చూపే లేదు. మనం అభివృద్ధి కోసం పడుతున్న తపన చూసి ఓర్వలేకపోతున్నారు. నేను అదే చెప్తున్నాను, నేను ఓడిపోలేదు నాకు ఓటు వేయని ప్రజలే ఓడిపోయారు. దర్శి అభివృద్ధిలో కొంచెం వెనకపడటానికి నా ఓటమి కారణమైంది. సాంకేతికంగా ఓడినా ప్రజల హృదయాలలో గెలిచాను. కొందరు కుట్రలు చేశారు, దాడులకు తెగపడ్డారు. అందుకే సాంకేతికంగా నేను ఓడిపోయాను. ప్రజలకు అర్థమైంది రాష్ట్రమంతా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఐటీ విద్యాశాఖ మాత్యులు నారా లోకేష్ నాయకత్వంలో కూటమి





ప్రభుత్వం ప్రజా ప్రభుత్వంగా ప్రజలకు చేస్తున్న మేలు చూస్తున్నారు. రాష్ట్రంలో ఏకపక్షంగా కూటమి ప్రభుత్వం అత్యధిక స్థానాలలో విజయం సాధించి ప్రజా ప్రభుత్వంగా విరాజిల్లుతుంది. ఈ కూటమి సునామిలో చైతన్యవంతమైన దరిశి ఓటర్లు తప్పటడుగు వేయడం, అందరి కుట్రల్లో బలి కావడం చాలా బాధాకరం. అయినా నేను వెనకడుగు వేయను, నేను దర్శి ప్రాంతాన్ని అభివృద్ధి ప్రాంతంగా మారుస్తా. ఈ ఏడాది నా ప్రయాణంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల ను ముందుకు తీసువెళ్ళగలుగుతున్నాను. మీరు చూస్తు న్నారు వారంలో ఐదు రోజులు దరిశిలో ప్రజలతో ఉంటున్నాను, ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నాను. దర్శి ప్రజలే ప్రాణంగా పని చేస్తున్నాను. నా ప్రాణం నా ప్రయాణం దర్శి ప్రాంత ప్రజలతోనే. నిరంతరం అధికారులతో, ప్రజాప్రతినిధులతో ప్రభుత్వం ద్వారా దర్శిని ఎలా అభివృద్ధి చేయాలని పరితపిస్తున్నాను. ఈ 11 నెలల కూటమి పాలనలో దర్శిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి అడుగులు ముందుకు వేయగలుగుతున్నాము. ప్రజల విరాళాలతో వైసిపి నిర్లక్ష్యానికి నిదర్శనంగా ఉన్న టీటీడీ కళ్యాణ మండపాన్ని పనులు ప్రారంభించుకున్నాం. త్వరలో అన్నా క్యాంటీన్ నిర్మాణం ప్రారంభమవుతుంది. ఇందుకు 60 లక్షలు నిధులు మంజూరయ్యాయి. 15 కోట్లతో గ్రామాలలో రోడ్లు, డ్రైయిన్‌లు వంటి అభివృద్ధి పనులు చేపట్టాం. ఐదు కోట్లతో ప్రధాన రహదారి నిర్మాణాలు మరమ్మతులు చేపట్టాం. 6.30 కోట్లతో గురుకుల పాఠశాల భవనాలు నిర్మించుకుంటున్నాం. ఇప్పటికే లోకేష్‌ను కోరడం జరిగింది, డిగ్రీ కళాశాల భవనాలకు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, త్వరలో ఆ నిధులు కూడా మంజూరవుతున్నాయని అన్నారు. ఉచిత మెగా మెడికల్ క్యాంపు, కంటి వైద్య శిబిరాలు, జాబ్ మేళాలు, ఇలా ప్రజలకు మంచి చేయాలన్న తలంపుతో అటు సంక్షేమం ఇటు అభివృద్ధితో పాటు సేవా కార్యక్రమాలకు ముందుండి పని చేస్తున్నాం. అదే విధంగా దర్శిలో ఇంటర్నేషనల్ డ్రైవింగ్ స్కూల్ తిరిగి మన ప్రభుత్వంలో ముందుకు తీసుకువెళ్లబోతున్నాం. దర్శిలో ఉన్న మినీ స్టేడియం నిర్మాణం, కోల్డ్‌స్టోరేజ్ నిర్మాణం, నగరపాలక పంచాయతీకి శాశ్వత భవన నిర్మాణం, రోడ్‌లు, డ్రైయిన్‌లు వంటి పలు మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేస్తున్నాం. దొనకొండ ప్రాంతాన్ని కరువులేని ప్రాంతంగా మార్చేందుకు కృషి చేస్తున్నాను. దొనకొండ విమానాశ్రయ ప్రాంతాన్ని పారిశ్రామిక ప్రాంతంగా మార్చి ఉపాధి అవకాశాలకు కృషి చేస్తున్నాను. ఇప్పటికే కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడుని కలవడం జరిగింది. ఆయన కూడా అందుకు సానుకూలంగా ఉన్నారు. అదే విధంగా దర్శి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో వసతులను మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నాను. అంతేకాక దొనకొండలో సోలార్ పార్కుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం ఒక మంచి పరిణామం. మా బాబాయి మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నా. అదేవిధంగా నాకు అండగా మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి, ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ఇలా అనేకమంది పెద్దలు నా వెంట ఉండి నడిపిస్తున్నారు. నేను ఒక్కటే చెప్తున్నాను, నాది అభివృద్ధి మంత్రం నేను దర్శిని అభివృద్ధి ప్రాంతంగా మార్చడమే నా లక్ష్యం. కుల మతాలకతీతంగా, రాజకీయాలకతీతంగా రాబోయే 25 ఏళ్ళు దర్శి ప్రజలతో ఉంటాను. అభివృద్ధి చేసి చూపిస్తానని మరొక్కసారి మాట ఇస్తున్నాను. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే దేశంలో యుద్ధ వాతావరణం కనిపిస్తుంది. పాకిస్తాన్ కవ్విస్తుంది ఈ సమయంలో మనం భారతదేశానికి అండగా నిలబడాలి ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకునే చర్యలను మనం గౌరవించి ముందుకు వెళ్లాలి. దేశం కోసం మనమందరం అని భారత్ మాతాకీ జై అంటూ నినదించాలి. వందేమాతరం అంటూ ప్రతి ఒక్కరూ నడుంబిగించాలి. కేంద్ర పీఎం నిధికి చేతనైన వరకు మనం కూడా ఈ యుద్ధ సమయంలో వితరణ ఇస్తే బాగుంటుంది. నా వంతుగా నేను ఒక లక్ష పీఎం సహాయనిధికి పంపేందుకు సిద్ధమయ్యాను. మీరు కూడా మీరు స్వచ్ఛందంగా పీఎం సహాయనిధికి పంపండి. దేశాన్ని రక్షించుకుందాం ఉగ్రవాదులను తరిమికొడదాం. అందరం ఐక్యంగా ఉందాం, దేశమంతా ఒకటేనని చాటి చెబుదాం. కులమతాలు వద్దు దర్శిని అభివృద్ధి ప్రాంతంగా మార్చుకుందాం. ఈ కార్యక్రమంలో యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారాపుశెట్టి పిచ్చయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షులు దొనకొండ, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు, దర్శి పట్టణ అధ్యక్షులు, నాగులపాటి శివకోటేశ్వరరావు, పిడతల నేమిలయ్య, కూరపాటి శ్రీను, బొమ్మిరెడ్డి ఓబుల్ రెడ్డి, వాసు, చిన్నా బీజేపి నాయకులు మండపాకుల శ్రీను, తిండి నారాయణరెడ్డి, జనసేన నాయకులు పుప్పాల పాపారావు, మాదాసు వెంకట శేషయ్య, కూటాల ప్రసాద్, తోట రామారావు, కార్యకర్తలు పాల్గొన్నారు.







నేటి దినపత్రిక సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## లక్ష్మీ నరసింహస్వామి ఆలయానికి వస్తువులు బహుకరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి పలువురు భక్తులు వివిధ రకాల వస్తువుల్ని బహుకరించారు. ఉత్తర అద్దంకి దామావారిపాలెంకు చెందిన దామా వంశీకృష్ణ జ్ఞాపకార్థం భార్య రాజ్యలక్ష్మి రూ.15వేల విలువ చేసే కొబ్బరికాయలు కొట్టే స్టాండ్ ను అందిం చారు. వేటపాలెం మండలం కడవకుదురుకు చెందిన సోమిశెట్టి వెంకట్రావు రూ. 11 వేల విలువ చేసే వెండి శంఖు, చక్రంతో కూడిన దీపారాధన కుం దిని అందిం చారు. కొరిశపాడు మండలం తిమ్మనపాలెంకు చెందిన సాదినేని లీల రూ. 15 వేల విలువ చేసే 102 గ్రాముల కిరీటాన్ని స్వామివారికి బహుకరించారు. ఆమేరకు కార్యనిర్వహణాధికారి తగు రశీదు దాతలకు అందించారు.

## ప్రాణత్యాగం చేసిన వీరజవాన్లు దేశానికి గర్వకారణం: ఎంపిపి లలితకుమారి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భారత్-పాకిస్తాన్ సరిహద్దులలో జరిగిన కాల్పులతో వీర మరణం పొందిన భరత మాత ముద్దు బిడ్డ శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కళ్ళి తాండా గ్రామానికి చెందిన మురళి నాయక్ వీర మరణం పొందడం మదర్స్ డే సందంర్భంగా తనను ఎంతో కలచి వేసిందని భట్టిప్రోలు ఎంపీపీ దావూరి.వెంకట లలిత మల్లేశ్వరరావు పేర్కొన్నారు.ఆదివారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణ త్యాగం చేసిన మురళి నాయక్ త్యాగం,భారత జాతి మరచిపోదని,దేశం కోసం ప్రాణాలర్పి ంచిన జవాన్ల త్యాగానికి గుర్తుగా వారి స్వ స్థలాలలో వారి వారి విగ్రహాలు ఏర్పాటు చేసి గౌరవించాలని పేర్కొన్నారు.ఆయన కుటుంబానికి,ఆయన తల్లి మంజుల కు తన ప్రగాడ సానుభూతి తెలియజేశారు.

## తాడికొండ సేవలు చిరస్మరణీయం



కర్లపాలెం, మేజర్ న్యూస్: తాడికొండ శ్రీని వాసరావు మాస్టర్ సేవలు చిరస్మరణీయం అని యుటిఎఫ్ బాపట్ల జిల్లా కోశాధికారి ఎం వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం శ్రీనివాసరావు మాస్టర్ నాలుగో వర్ధంతి సందర్భ ంగా ఆయన చిత్రపటానికి స్థానిక కర్లపాలెం యుటిఎఫ్ ఆఫీసు యందు పూలమా లవేసిఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి కర్లపాలెం యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వై వి నారాయణ అధ్యక్షత వహించగా ఎం వెంకటేశ్వర్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన ఒక మంచి శ్రీనివాసరావు మాస్టరన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ ప్రతినిధులు సిహెచ్ ప్రభాకర్, వి రాఘవేంద్ర, సిహెచ్ అజయ్ కుమార్ ఈ పోలీసు రావు, డి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో కదిరి బ్రదర్స్



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం తెలంగాణ రాష్ట్రంలోని మహబూబ్ నగర్ పట్టణంలో బృందావన్ గార్డెన్స్ నందు శీలంవారిపల్లె గ్రామానికి చెందిన తీకెనంగురుస్వామి కమల దంపతుల కుమార్తె జ్ఞాపిక సంతోష్‌ల వివాహవేడుకల్లో కదిరి బాబురావు విద్యాసంస్థల చైర్మన్ కె.వి.ప్రకాశరావు, సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి, పలువురు అభిమానులు పాల్గొని నూతన వధూవరులు జ్ఞాపిక సంతోష్‌లను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వి.ప్రకాశరావు, కదిరి పార్ధసారధి, ఇరగని చలపతిరావు, కొట్టే వెంకటప్రసాద్ రావు, కదిరి రమణయ్య, తీకెనం బ్రదర్స్, పలువురు బంధువులు, స్థానికులు పాల్గొన్నారు.

# విస్తృతస్థాయి సమావేశంలో ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు గ్రామంలోని ఎంప్లాయిస్ రిక్రియేషన్ క్లబ్ లో ఈరోజు కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆనంద బాబు మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ సంస్థాగత ఎన్నికలు పూర్తి చేసుకోవాల్సిన అవసరం మన మీద ఎంతైనా ఉంది. కుటుంబ సాధికార సారదలను మనం నియమించుకు న్నాము. ఇప్పుడు బూతులు మరియు గ్రామ కమిటీలను పూర్తి చేసుకోవాలి. మనం పాత స్ట్రక్చర్ని వాడుతున్నాము కాకపోతే కొత్తగా బూతు కన్వీనర్కు తోడుగా కో కన్వీనర్లు నియమించుకో వాల్సి ఉంటుంది. అలాగే యూనిట్ మరియు క్లస్టర్ కూడా కో కన్వీనర్లను నియమించుకోవాలి. కొల్లూరు మం డల పరిధిలోని అన్ని గ్రామాల నాయ కులు మరియు కార్యకర్తలతో మా ట్లాడి బూత్, యూనిట్, క్లస్టర్, మరి యు గ్రామ కమిటీలను నియమిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొల్లూరు మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## తనిఖీలు నిర్వహించిన పోలీస్ యంత్రాంగం





సూర్య ప్రతినిధి బాపట్ల: ప్రస్తుతం దేశంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా లోని రైల్వే స్టేషన్ లు, బస్టాండ్లు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో ఆదివారం జిల్లా పోలీస్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు నిర్వ హించారు. అనుమానాస్పద వ్యక్తుల చొరబా టును నిరోధించి, నిషేధిత, పేలుడు పదార్థాల అక్రమ రవాణాను అడ్డుకోవడమే ముఖ్య ఉద్దేశ్య ంతో ఈ తనిఖీలను నిర్వహించా మన్నారు. శాంతిభద్రతలకు ముప్పు వాటిల్లే విధంగా సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే అవకాశం ఉన్న అసాంఘిక శక్తులను గుర్తించేందుకు పోలీసు బృందాలు ఆకస్మికంగా ఆయా ప్రదేశాల్లోకి ప్రవేశించి అనుమానితుల లగేజీలు, బ్యాగులు, ఇతర వస్తువులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వారి యొక్క గుర్తింపు కార్డులు, ప్రయాణం గమ్యం, ఉద్దేశ్యం వంటి వివరాలను సేకరించారు. ప్రజల భద్రతే ప్రథమ కర్తవ్యం గా జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజల రక్షణకు దృఢమైన ముందస్తు భద్రతా చర్యలు చేపట్టారు. ఈ తనిఖీలలో పోలీస్ జాగిలాలను కూడా వినియోగించారు. బాపట్ల, చీరాల రైల్వే స్టేషన్ లలో, రైల్వే ట్రాక్ ల వెంట జాగిలాలతో తనిఖీలు చేశారు. పార్సిల్ లను, లాగేజీలలో అనుమానాస్పద వస్తువులను గుర్తించేందుకు జాగిలాలచే తనిఖీ చేశారు.



## కుచ్చళ్లపాడులో మెడికల్ క్యాంపు

వేమూరు(భట్టిప్రోలు) మేజర్‌న్యూస్: మండలంలోని కుచ్చళ్ళపాడు గ్రామంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఆదివారం గ్రామంలో శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి దేవస్థానం పున ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక మెడికల్ క్యాంపు నిర్వహించారు.వైద్యాధికారి డాక్టర్ వెంకటలక్ష్మి వచ్చిన భక్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.ఆమెతోపాటు ఏఎన్ఎంలు రమాదేవి,డి కమల జ్యోతి,భాగ్యలక్ష్మి,హెల్త్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, ఆషాలు పాల్గొన్నారు,గ్రామ కార్యదర్శి సాదిక్ ఆలీ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## చైతన్యంతో నాయి బ్రాహ్మణులు ముందుకు సాగాలి



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలో ప్రభుత్వ పథకాలు వినియోగించుకోటంలో నాయి బ్రాహ్మణులు చైతన్యవంతంగా వ్యవహరించాలని నాయి బ్రాహ్మణ రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం చీరాల రామాపురంలో బాపట్ల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తాడివలస దేవరాజు ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ వైద్యులు డాక్టర్ హైమా సుబ్బారావు మాట్లాడుతూ సంఘీయుల సమస్యల పట్ల చైతన్యంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పరిష్కరించుకోవాలని ఆయన కోరారు. నాయి బ్రాహ్మణులు చైతన్య పరచటానికి ప్రతి జిల్లాల్లో సదస్సులు నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్కాపురం కనకారావు, అన్నవరపు బ్రహ్మయ్య, రాష్ట్ర వర్కింగ్ పర్సెంట్ కొమ్మవాకి భాను ప్రసాద్, సహ అధ్యక్షులు యం.బాలయ్య, గౌరవ అధ్యక్షులు పాత్తూరు గురుస్వామి, రాష్ట్ర సంఘం గౌరవ సలహాదారు కనుపర్తి జానకిరామ్, గౌరవ వృత్తిదారుల కన్వీనర్ రాయవరపు గణపతి పాల్గొన్నారు.

## సమాజానికో బహిరంగ లేఖ కరదీపిక ఆవిష్కరణ




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భావితరాల వారికి బంగారు భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని అన్నారు ఉద్యమ నాయకులు డాక్టర్ బి సి సాయిబాబు. బాపట్ల పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో ఆదివారం మరో గ్రంథాలయ ఉద్యమ కార్యాచరణ లో భాగంగా సమాజానికో బహిరంగ లేఖ కరదీపిక లను ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ భావితరాల వారికి బంగారు భవిష్యత్తును అందించాల్సిన బాధ్యత సమాజంపై ఉందని. పిల్లలకు పుస్తక పఠనం పై ఆసక్తిని కలిగించి, వారిని సరయిన మార్గంలో నడిపించడం మనందరి సామాజిక బాధ్యత. పిల్లల సెల్ ఫోన్ వాడకాన్ని పరిమితం చేయడం, వారిని పుస్తక పఠనం వైపు మళ్ళించడం నేటి మన కర్తవ్యం. అలాగే, పిల్లలకి మాతృభాష లోనే ప్రాథమిక విద్య అందించడం మరో ముఖ్యమైన అంశం అని తెలియజేశారు. చిత్రకారుడు గుడంశెట్టి వెంకటేశ్వర్లు, శాఖా గ్రంథాలయాధికారి ఏ శివాజీ గణేషన్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చీరాలలో సమైక్యతా ర్యాలీ




చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ ఎన్ఆర్పియం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్, రోటరీ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో భారత వీర జవా న్లకి సంఘీభావంగా ఆదివారం సమై క్యతా ర్యాలీ నిర్వహించారు. సంద ర్భంగా చీరాల హైస్కూల్ పార్కు నుండి మునిసిపల్ ఆఫీసు, బస్టాండ్ సెంటర్, గడియారస్తంభం సెంటర్, ముంతావారి సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. జోహార్ వీర జవాన్ మురళీ నాయక్, వందేమాతరం, భారతమాతాకీ జై, ఉగ్రవాదం నశించాలి, ఖబడ్దార్ పాకిస్థాన్, భారత్ ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదాలతో పట్టణంలో హోరెత్తిస్తూ ముం దుకు సాగారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాకిస్తాన్‌పై పోరు సాగించిన వీర జవాన్లకు భారతీయుల తరఫున పాదాభివందనం అన్నారు. పాకిస్తాన్‌పై యుద్ధంతో దేశ ఖ్యాతిని మరోసారి చాటి చెప్పారని కొనియాడారు. కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, బాల వెంకటేశ్వరరావు, చారగుళ్ళ గురు ప్రసాద్, నక్కల సురేష్ బాబు, వలివేటి మురళీకృష్ణ, గ్రంధి నారాయణమూర్తి, డి.వి.సురేష్, గుర్రం రాఘవరావు, బదిరి, రమేష్, పూర్ణా, వాకింగ్, రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలికి దరఖాస్తు చేసుకోవాలి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం యాజలి గ్రామంలో వేంచేసియున్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంకు నూతన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు దరఖాస్తు చేసికోవాలని దేవస్థానం మేనేజర్ ఎం.శ్రీనివాసరావు తెలిపారు. దరఖాస్తులను ఈ నెల 26 లోపు బాపట్ల దేవాదాయశాఖ కార్యాలయంలో అందజేయాలని విజయవాడ దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశాలు జారీ చేశారన్నారు

# వైభవంగా నరసింహస్వామి జయంతి వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో ని కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ఆదివారం లక్ష్మీ నరసింహస్వామి జయంతి సందర్భంగా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. తొలుత లక్ష్మీ నరసింహస్వామి వారికి పంచామృత అభిషేకం వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవాలయం ఛైర్మన్ కుందురు తిరుపతి రెడ్డి దంపతులు లక్ష్మీ గణపతి హెూమం. సుదర్శన హెూమం వైభవంగా నిర్వహించారు. అనంతరం లక్ష్మీ నరసింహస్వామి వారికి శాంతి కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పాల్గొని లక్ష్మీ నరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డిని దేవాలయం ఛైర్మన్ కుందురు





తిరుపతిరెడ్డి సత్కరించారు. లక్ష్మీ నరసింహస్వామి జయంతి వేడుకలులో టీడీపి సీనియర్ నాయకులు శ్యామల కాశి రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, టీడీపీ మండల కమిటీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతి రెడ్డి, కొలిపర్తి మారుతి కుమార్, దేవస్థానం కమిటీ కార్యదర్శి కొప్పురపు సత్యాలు, కోశాధికారి ఉప్పాల నరశింహరావు, ముచ్చర్ల ధర్మారావు, కమిటీ సభ్యులు సింగరాజు మాలకొండేశ్వరరావు, మాకినేని సాయిరాం, కంబాలదిన్నె శ్రీనివాసులు, ఉప్పాల సుబ్బారావు పాల్గొన్నారు. ఆలయంలో భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని విట్టా సుబ్బరత్నం కళ్యాణ మండపంలో గుడిమెట్ట గ్రామానికి చెందిన సీనియర్ న్యాయవాది మధిరె శ్రీరామిరెడ్డి కుమార్తె చి.ల.సౌ లక్ష్మి నిఖిత, రామాపురం గ్రామానికి చెందిన అన్నపురెడ్డి రంగలక్ష్మమ్మ కుమారుడు చి.భరత్ కుమార్ రెడ్డిలకు జరిగిన వివాహ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ పాలుగుళ్ల శేషశయనారెడ్డి, టీడీపీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.





## జాతీయ నాయకుల జీవిత గాధలను స్ఫూర్తిగా తీసుకోవాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: చీరాల రూరల్ స్వాతంత్ర ఉద్యమంలో పోరాడిన జాతీయ నాయకుల గాధలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని గ్రంథపాలకరాలు డి.దానమ్మ అన్నారు. చీరాల బాయ్స్ హైస్కూల్ రోడ్‌లోని శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో ఆదివారం విద్యార్థులకు నీతి కథలు, జాతీయ నాయకుల జీవిత చరిత్రలు ప్రత్యేక శిక్షణ అందజేశారు. అనంతరం విజ్ఞానదాయకమైన పుస్తకాలు చదివించి వారి చేత మరల కథ చెప్పించారు. ఈ వేసవి సెలవుల్లో పిల్లలు గ్రంథాలయాన్ని బాగా ఉపయోగిం చుకొని విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా గొట్టిపాటి లక్ష్మి జన్మదిన వేడుకలు



దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టీడీపీ నాయకులు వీరపునేని వెంకన్న చౌదరి ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనసారా దేవుని ప్రార్థిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దర్శి నియోజకవర్గం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కష్టపడుతూ నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకోవటానికి ప్రజాదర్బార్ ఏర్పాటు చేసి తక్షణ పరిష్కారం చూపుతున్న యంగ్ అండ్ డైనమిక్ లీడర్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. ఈ కార్యక్రమంలో శింగమనేని హనుమంత్, దుగ్గెంపూడి కోటేశ్వరరావు, కామేపల్లి చెంచయ్య, గుండవరం పెద్దన్న విప్పర్ల శేషు, షేక్ సుభాని, వల్లపునేని ఆదినారాయణ, తోట కోటేశ్వరరావు, రాచగోర్ల వెంకటయ్య, గుమ్మా శేఖర్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే ఇంటూరి



ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్దపట్టపు పాలెం గ్రామంలో తూపిలి పోలయ్య గోవిందమ్మ కుమారుడు అంకయ్య, వెంకటలక్ష్మి వివాహ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే



చీరాల, మేజర్‌న్యూస్: మండలంలోని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ నూతన గృహప్రవేశ ఆహ్వానం మేరకు చీరాల ఎమ్మెల్యే మద్దూరి మాలకొండయ్య ఈ ఆదివారం వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా విచ్చేసిన ఎమ్మెల్యే కొండయ్యకు మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ ఘనంగా సత్కరించారు. అనంతరం మాజీ హెూమ్ మినిస్టర్ వసంత నాగేశ్వరావుతో కొద్దిసేపు మాట్లాడి ఆరోగ్య పరిస్థితులపై ఎమ్మెల్యే కొండయ్య తెలుసుకున్నారు.

## మండలంలో దద్దాల జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణయాదవ్ జన్మదిన వేడుకలను శనివారం సిఎస్ పురం మండల వైసీపీ కార్యాలయంలో మండల వైసిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు సమకూర్చిన కేకును జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మితికేలగురవయ్య, వైసిపి యువనేత మన్నేపల్లి వెంకటరవి, పలువురు నాయకులు అభిమానుల హర్షధ్వానాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు తినిపించుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ వైసిపి అధిష్టానం పిలుపునిచ్చిన కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహిస్తూ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సమాజసేవలు ప్రజా సేవ చేస్తూ కార్యకర్తలకు అండగా నిలుస్తున్న దద్దాల నారాయణ యాదవ్ ఇలాంటి పుట్టినరోజులు జరుపుకుంటూ ప్రజలకు సేవలు అందించేలా పదవులు పొందాలని కోరుకుంటూ దద్దాలకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలువుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైయస్ఆర్ టియుసి అధ్యక్షుడు మితికేలగురవయ్య, భువనగిరి వెంకటయ్య, మన్నేపల్లి వెంకటరవి, బత్తుల దేవ రాజు, షేక్ గౌస్ బాషా, బోయిన కొండయ్య, పద్మనాభం, జోసెఫ్, పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వాహనాలను ఎస్ఐ తనిఖీ



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని పొట్టి సుబ్బయ్య పాలెం జంక్షన్ నందు ఆదివారం వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు బాబు వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డ్యూటీ ఆదేశాల మేరకు చీరాల సబ్ డివిజన్ డి.ఎస్.పి ఆధ్వర్యంలో భాగంగా ఈ వాహనతనిఖిలు నిర్వహిస్తున్నా మని తెలుపుతూ వాహనదారులు వారికి తెలియని వ్యక్తుల ను లిఫ్ట్ అడిగినచో ఎక్కించుకోరాదని ఈ సందర్భంగా సూచించారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో పూజలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేక విగ్రహానికి పంచామృత అభిషేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టు ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి దేవస్థానం కార్యనిర్వహణాధికారి గిరిరాజు నరసింహబాబు, ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ అధ్వర్యంలో ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం ఆధ్వర్యంలో స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి హారతులు ఇచ్చి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో దాతల సహకారంతో భక్తులకు భోజనవితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఇఓ శ్రీగిరిరాజు నరసింహబాబు, దేవస్థానం వ్యవస్థాపక ధర్మకర్త కొమ్మినేని చినఆదినారాయణ, ట్రస్టుబోర్డు మాజీ సభ్యులు జిలకర అంజలీదేవి నారాయణమూర్తి, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు



ఉలవపాడు, మేజర్‌న్యూస్: ఉలవపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం నందు ఈనెల7 నుండి 17 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కోటిరెడ్డి సుదీష్ చంద్రారెడ్డి,ఆలయ కార్యనిర్వాహణాధి వెలగం శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. 7వ తేది అంకురార్పణ, 8న ధ్వజారోహణ, చప్పరసేవ, శేష వాహనం, 9న చప్పర సేవ హంస వాహనం, 10న చెప్పరసేవ సింహవాహనం, 11న పొన్నుమాను హనుమంత సేవతోపాటు సాయం త్రం భరతనాట్యం,రాత్రి సత్యహరిచంద్ర నాటకం, 12న మోహిని ఉత్సవం, గరుడ వాహన సేవ, రాత్రి శ్రీ బాల నాగమ్మ నాటకం, 13న సూర్యప్రభ వాహనము,చంద్రప్రభ వాహనము,ఏనుగు సేవ, రాత్రి దేవనర్తకి పూర్తి నాటకం, 14న ఉదయం శ్రీ స్వామివారి కళ్యాణం అనంతరం అన్న ప్రసాదం వితరణ జరుగును. సాయంత్రం శ్రీ స్వామివారి పూల రథోత్సవం, 15న చప్పరసేవ దొంగల దోపు, 16న ముసుగుల సేవ ధ్వజావరోహణ, 17న రాత్రి ఏకాంత సేవ అలాగే 11 నుండి 13వ తేదీ వరకు గొప్ప నాదస్వర కచ్చేరీ లు జరుగును.మండల పరిధిలోని చుట్టు ప్రక్కల గ్రామా ల భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా వారు కోరారు.

## కూచిపూడి నృత్య ప్రదర్శన



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: బాపట్ల పట్టణంలో కొలువై ఉన్న శ్రీ మత్సుందర వల్లీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి 1432వ నవాహ్నిక వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం జరిగిన సాంస్కృతికతిక కార్యక్రమాలలో శ్రీ వైష్ణవి బృందం చే కూచిపూడి నృత్య కార్యక్రమం ప్రదర్శించబడింది. ఈ కార్యక్రమానికి భక్తులు అశేషంగా పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలి

**నగర సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ -1 వద్ద ఫుడ్ కోర్టు, పార్కుకు ప్రణాళికలు**

**దక్షిణ బైపాస్‌లో రూ.70 లక్షలతో సెంటర్ డివైడర్ పనులకు శంకుస్థాపన**

**46వ డివిజన్‌లో రూ.14 లక్షలతో నిర్మించిన సీసీ డ్రైన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్**





ఒంగోలు, మేజర్‌న్యూస్: నాణ్యతలో రాజీపడొద్దు, నగరంలో అభివృద్ధి పనులు ముమ్మరం చేయాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. ఆదివారం ఒంగోలు నగరంలో రూ.84 లక్షలతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా నగరంలోని సౌత్ బైపాస్ రోడ్డు సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు నందు రూ 70 లక్షల వ్యయంతో నిర్మించనున్న సెంటర్ డివైడర్‌కు శంఖుస్థాపన చేశారు. అనంతరం 46వ డివిజన్ కర్నూల రోడ్డులో అల్లూరి సీతారామరాజు వీధిలో రూ 14 లక్షలతో నిర్మించిన సిసి డ్రైన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ ఒంగోలులో అభివృద్ధి పనులు ముమ్మరం చేసినట్లు తెలిపారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతతో రాజీపడొద్దని సూచించినట్లు తెలిపారు. ఆరు నెలల్లో ఒంగోలు నగరం ఇంకా మరింతగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు. సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ -1 వద్ద ఫుడ్‌కోర్టు, పార్కు ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలియజేశారు. రుచికరమైన ఆహార పదార్థాలు ఉండేలా, పార్కు సదుపాయం కల్పించేలా ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. నగర అభివృద్ధిలో ప్రజలు కూడా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంకటేశ్వరరావు, కార్పొరేటర్లు మస్తానమ్మ, చింతపల్లి గోపి, టిడిపి ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# విశ్వబ్రాహ్మణులకు అండగా ఉంటా: ఎమ్మెల్యే జనార్ధన్

**అట్టహాసంగా విశ్వబ్రాహ్మణ సంఘ జిల్లా అధ్యక్షునిగా బాబు ప్రమాణ స్వీకారం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విశ్వబ్రాహ్మణులకు తాను ఎప్పుడూ అండగానే ఉంటానని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షునిగా పిఎస్ బాబు ప్రమాణ స్వీకారం అట్టహాసంగా జరిగింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, రాష్ట్ర అధ్యక్షులు చేవూరి రామస్వామి ఇరువురి చేతుల మీదుగా ప్రమాణ స్వీకారం ఘనంగా జరిపించారు. శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘానికి ఏ అవసరం వచ్చినా నేనున్నానని పూర్తి భరోసా ఇచ్చారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వివిధ మండలాల నుంచి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ కమిటీల వారు విశ్వబ్రాహ్మణ సంఘీయులు పాల్గొని కార్యక్రమాలు జయప్రదం చేశారు. ఈ





కార్యక్రమంలో మై న్యూస్ ఎండి కొండూరి విశ్వసేన్, పులివర్తి అజయ్, 25వ డివిజన్ అధ్యక్షులు, నూతక్కి వెంకటేశ్వరరావు, అధికార ప్రతినిధి ఆహ్వాన కమిటీ సభ్యులు రావూరి లక్ష్మయ్య, ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ ఉద్యోగల సంక్షేమ సంఘం అధ్యక్షులు, కీనల శ్రీనివాస్ ఆచారి, సుతారం శ్రీనివాసులు, గోనుగుంట బ్రహ్మేంద్ర కుమార్, గోనుగుంట బ్రహ్మానంద శర్మ, గారు మోహనకృష్ణ, ఆదిమూలం సుబ్బారావు, నూతలపాటి శేషాచారి, బ్రహ్మ సిద్ధార్థ, బ్రాహ్మణ చారి, వేల్పురి రామారావు, తదితరులు పాల్గొన్నారు. చివరగా పిఎస్ బాబు అధ్యక్షులు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతివిశ్వబ్రాహ్మణ కుటుంబ సభ్యులకు ధన్యవాదములు తెలియజేశారు.



# పార్టీ విధేయులకు పట్టం

**ప్రకాశం జిల్లాలో ఇద్దరికి నామినేటెడ్ పదవులు**

**జిల్లా డిసిఎంఎస్ ఛైర్మన్‌గా శ్యామల కాశిరెడ్డి**

**జిల్లా పిడిసిసి బ్యాంకు ఛైర్మన్‌గా కామేపల్లి సీతారామయ్య**

**ఎమ్మెల్యే దామచర్లను కలిసి కృతజ్ఞతలు తెలిపిన సీతారామయ్య**

**ఎమ్మెల్యే ఉగ్రను కలిసి కృతజ్ఞతలు తెలిపిన శ్యామల కాశిరెడ్డి**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితాలో ప్రకాశం జిల్లాలో కీలకమైన రెండు పోస్టులను భర్తీ చేసింది. మొదటి నుండి పార్టీకి విధేయులుగా ఉన్న వ్యక్తులకు పట్టం కట్టింది. ప్రకాశం జిల్లా డిసిఎంఎస్ చైర్మన్‌గా శ్యామల కాశిరెడ్డిని, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్‌గా డా. కామేపల్లి సీతారామయ్యలను నియమించింది. దీంతో ఇరువురిలో హర్షం వ్యక్తం అయ్యింది. పార్టీ శ్రేణులు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

### ఎమ్మెల్యే దామచర్లను కలిసిన సీతారాయ్య

పిడిసిసి బ్యాంకు ఛైర్మన్‌గా పదవి రావడానికి కృషి చేసిన ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌ను డా. కామేపల్లి సీతారామయ్య మర్యాదపూర్వకంగా ఆయన నివాసంలో కలిశారు. శాలువా కప్పి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పదవి రావడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారాలోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిబద్ధతతో పని చేస్తామని పేర్కొన్నారు.

### ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన శ్యామల కాశిరెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన నామినేటెడ్ పదవుల జాబితాలో శ్యామల కాశిరెడ్డికి అవకాశం దక్కింది. ఈ సందర్భంగా కనిగిరి శాసన సభ్యులు డా. ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వంగా కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు కలిశారు. శాలువాతో ఘనంగా సత్కరించారు. నాకు పదవి రావడానికి సహకరించిన ప్రతీ ఒక్కరికి నా ధన్యవాదాలు తెలిపారు. నాపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి, టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చిలకల వెంకటేశ్వరరెడ్డి, రెడం నారాయణరెడ్డి, సంపతి రాజగోపాల్, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సేవా కార్యక్రమాలు విస్తృతం చేయాలి: మండవ మురళీకృష్ణ


ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రకాశం జిల్లా కమ్మవారి సేవా సంఘం 1కె డోనార్స్ క్లబ్ సభ్యుల ఆత్మీయ సమావేశం ఆదివారం బృందావనం ఫంక్షన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కమ్మవారి సేవా సమాఖ్య ట్రస్ట్ చైర్మన్ మండవ మురళీకృష్ణ మాట్లాడుతూ ఈ1కె డోనార్స్ క్లబ్ సభ్యుల సంఖ్యను రాబోయే రోజుల్లో గణనీయంగా పెంచాలని, ఈ క్లబ్ చేస్తున్న కార్యక్రమాలు రాష్ట్రంలోని అన్ని కమ్మ సంఘాలు ఆదర్శంగా తీసుకునే విధంగా ఉండాలని అన్నారు. విద్య, వైద్యం స్వయం ఉపాధి క్రీడలు వంటి అంశాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యా, వైద్య, వ్యాపార, ఉద్యోగ రంగాలకు చెందిన ప్రముఖులు డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, బెల్లం కోటయ్య, కామని చినబాబు, భగీరథ కెమికల్స్ జనరల్ మేనేజర్ లింగమనేని వెంకట రామయ్య చిడిపోతు వెంకటేశ్వర్లు, పోతినేని శ్రీనివాసరావు, గోరంట్ల రవికుమార్, అలా హనుమంతరావు కాట్రగడ్డ రఘుపతిరావు, పాటిబండ్ల వెంకటేశ్వర్లు రావుల పద్మజ, వి.వి.సుజాత డాక్టర్ నామినేని కిరణ్, మన్నం శ్రీనివాస్ మండవ సుబ్బారావు, పావులూరి బాపయ్య చౌదరి టీమ్ లీడర్లు, క్లబ్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నగర ఎన్నికలు ఏకగ్రీవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఒంగోలు పట్టణ శాఖ ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. నగరంలోని ఒంగోలు నందలి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం భవనంలో ఎన్నికల అధికారి సయ్యద్ మసూద్ అలీ, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో ప్రతీ పదవీకి ఒకే నామినేషన్ దాఖలు కావడంతో నగర ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. ఒంగోలు పట్టణ అధ్యక్షులుగా మోటా శ్రీనివాస్‌రావు, కార్యదర్శిగా శ్రీకాంత్ రెడ్డి ట్రెజరర్‌గా ఏసు రత్నం, సహాధ్యక్షులుగా డివి శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్‌గా అనుపమ శ్రీనివాసులు, నివేదిత, ప్రసన్నకుమారి, సుమతి మల్లేశ్వరరావు, అహ్మద్ బాషా, జాయింట్ సెక్రెటరీలుగా సుజాత, అనూష, వంశీకృష్ణ, సులేమాన్, దినకర్ , ఏమర్సన్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఒంగోలు గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ పరిపాలన అధికారి నున్నా విజయలక్ష్మి ఎన్నికైయ్యారు. కార్యక్రమ తదనంతరం ప్రకాశం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్ష కార్యదర్శులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి, వరకుమార్‌లు ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అభినందించారు. వచ్చే నెల 5వ తేదీన విజయవాడలో తలపెట్టిన రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి సంబంధించిన ఒంగోలు పట్టణ నూతన కార్యవర్గం, తాలూకా కార్యవర్గానికి జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్ రెడ్డి, వరకుమార్‌లు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీలో భాగస్వామ్య పక్షాన ఎస్టియు జిల్లా అధ్యక్షులు మల్లికార్జున రావు, తెలుగు నాడు కార్యదర్శి ఆంజనేయులు, ఏపీ టాసా స్టేట్ సెక్రటరీ అబ్దుల్ ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.



# నారాయణబాబును పరామర్శించిన ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : అనారోగ్యంతో ఒంగోలులోని కిమ్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్న పొదిలి మాజీ జడ్పీటీసీ సభ్యులు కాటూరి నారాయణ బాబును ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి పరామర్శించారు. ఆదివారం హాస్పిటల్‌కు వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మాగుంట వెంట వై. వెంకటేశ్వర రెడ్డి, అవులూరి యలమంద, ఉలవ గోపి, కంచర్ల రమేష్, తదితరులు ఉన్నారు.



**ఇటీవల తెలంగాణ గ్రూప్స్ -1లో డిఎస్పీగా అర్హత సాధించిన కందుకూరు నియోజకవర్గంలోని లింగసముద్రంకు చెందిన సుదర్శన్‌రెడ్డి ఆదివారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.**

# ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయితి పరిధిలోని శాఖ గ్రంథాలయంలో గ్రంథ పాలకురాలు వారి ఆధ్వర్యంలో గ్రంథాలయ కమిటీ అధ్యక్షులు రామిరెడ్డి అధ్యక్షతన ఆదివారం ఘనంగా అంతర్జాతీయ మాతృ దినోత్సవ వేడుకలుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ న్యాయవాది షేక్ హాజరాంబి హాజరై తొలుత గ్రంథాలయంలో నిలయమైన సరస్వతి మాత విగ్రహానికి పుష్పలంకరణ గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింట కొలువై ఉండే దైవం అమ్మ జగత్తులో ఎన్ని రకాల ప్రేమలున్నా కానీ అమ్మప్రేమ వెలకట్ట లేనిది అంతులేనిది మన జీవితాంతం సేవలు అందించిన అమ్మ ఋణం తీరదు తీర్చలేనిది. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ప్రసన్న కుమారి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బి.రామిరెడ్డి, శ్రీ పాతాళ నాగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ శివా పురం ఆంజనేయులు, వెంకటేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు గంజి వీరయ్య, విశ్రాంత ఉప విద్యాశాఖ అధికారి ఎం.కాశీశ్వర్ రావు, యోగ ఉపాధ్యాయులు బివిస్ నారాయణరెడ్డి, ఉపాధ్యాయులు జెయమ్ శివప్రసాద్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు డి.ఎ ెంకటేశ్వర్లు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ వార్డు గ్రహీత ఎం.పిచ్చయ్య, పారా లీగల్ వాలంటరీ ఏ.మధుసూదన్, విశ్రాంత ఉపాధ్యాయులు పి.రంగారెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ఓబులేసు, విశ్రాంత సర్వేర్ రెడ్డి మల్లారెడ్డి, యువ ప్రగతి పథం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు ఎస్‌డి ఫరూక్ తదితరులు పాల్గొన్నారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులచే వారి మాతృమూర్తులకు సత్కారం ఘనంగా నిర్వహించారు.




## చలివేంద్రం ప్రారంభం

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని అయ్యలూరివారిపల్లె గ్రామంలో టీడీపీ నాయకులు సమ్మనతిరపతయ్య ఏర్పాటు చేసిన తాగునీటి చలివేంద్రాన్ని అదేవిధంగా మజ్జిగ పంపిణీని ఆదివారం మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంగయ్య మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది లేకుండా చల్లని తాగునీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని అదేవిధంగా సమాజసేవలల్లో టిడిపి కూటమి నాయకులు ముందుండి ప్రజలకు సేవలు అందించాలని రహదారుల వెంబడి అవసరమైన ప్రాంతాల్లో వేసవి ఎండలు తీవ్రంగా ఉన్నందున కూటమి పార్టీల శ్రేణులు చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించి చలివేంద్రం ఏర్పాటు చేసిన సమ్మనతిరపతయ్యను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.వెంగయ్య, బొబ్బూరి రమేష్, జి.రామచంద్రారెడ్డి, బత్తుల వెంకటాద్రి, దాత సమ్మన తిరపతయ్య బ్రదర్స్, సిహెచ్ శ్రీనివాసులు (జినుగు వారిపల్లె), పలువురు నాయకులు స్థానికులు పాల్గొన్నారు.

## ఘనంగా దద్దాల జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల వైసీపీ అధ్యక్షుడు పాలగుల్ల మల్లికార్జునరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి వైసిపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ జన్మదిన వేడుకలను శనివారం రాత్రి హైదరాబాద్ మల్లికార్జునరెడ్డి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, అభిమానుల ఆనందోత్సాహాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకుని పలువురికి పంచిపెట్టారు. అనంతరం పలువురు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటం వైసిపి అధిష్టానం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ అనతికాలంలోనే నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని పొంది కార్యకర్తలకు అండగా నిలిచి ఆర్థిక చేయూతనిచ్చి నేనున్నానంటూ భరోసా కల్పించినేత దద్దాల నారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో పాలగుల్ల మల్లికార్జునరెడ్డి, దుగ్గిరెడ్డి ప్రతాప్ రెడ్డి, సర్పంచులు రాధాకృష్ణారెడ్డి, ప్రవీణ్, సిద్దు వెంకటరెడ్డి, జి.రంగారెడ్డి, బీరం వెంకటేశ్వర్లు, శివ దామోదర్, పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## 20న సమ్మెను జయప్రదం చేయండి




గిద్దలూరు, మేజర్‌న్యూస్: సిఐటియు గిద్దలూరు ఏరియా కమిటీ విస్తృస్థాయి సమావేశం ఆదివారం స్థానిక యుటిఎఫ్ కార్యాలయం నందు బి.నర్సింహులు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ పాల్గొని మాట్లాడుతూ ఈనెల 20వ తేదీన దేశవ్యాప్తంగా ఉద్యోగ కార్మిక కర్షక సంఘాలు సార్వత్రిక సమ్మెకు పిలిపివ్వడం జరిగిందని ఈ సమ్మెలో గిద్దలూరు ప్రాంతంలో ఉన్న కార్మిక ఉద్యోగులు అందరూ పాల్గొని సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవర్ణ చేస్తూ నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకురావడంతో కార్మికులకు ఉన్న హుక్కులు హరించుకు పోతున్నాయన్నారు. కనీస వేతనాలు చట్టం, పిఎఫ్ ఈఎస్ఐ చట్టం, కార్మికులు సమ్మె చేసినప్పుడు యజమాన్యాలతో వ్యారసారాలు చట్టం, పారిశ్రామిక వివాదాల చట్టం, తదితర చట్టాలను కేంద్రం ప్రభుత్వం రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌గా తీసుకురావడంతో కార్మికులను బానిసలుగా మారుస్తుందని అన్నారు. ఈ చట్టాలను యధావిధిగా అమలు చేసేందుకు దేశవ్యాప్తంగా జరుగుతున్న సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు టీ.ఆవులయ్య డి.తామన్, ఆయా కార్మిక సంఘాల నాయకులు ఎస్కే నూర్జహాన్ ఏమన్నా, జి.విశ్రాంతమ్మ, డి.రూతమ్మ, ఐ.చంటయ్య, ఎస్.కె.సమీరా, ఎం.వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే యానాదులకు మేలు: తిరువీధుల



బాపట్ల, మేజర్‌న్యూస్: యానాదుల కష్టాలను గుర్తించి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అని తెలియజేశారు యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు న్యాయవాది తిరువీధుల శంకర్ ప్రసాద్. బాపట్ల జిల్లా రేపల్లె మండలం లోని బాబ్బారలంక, విశ్వరం యానాది కాలనీలలోని పీతల మాపియా బాధిత కుటుంబాలను పరామర్శించి మాట్లాడుతూ టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ ఎన్ డి ఏ కూటమి యానాది ప్రజలను గుర్తించి వారికి ఆధార్, రేషన్ కార్డు, నివాస స్థలాలు, పక్కా ఇల్లు ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అదే విధంగా యానాధులను ఇబ్బంది గురిచేసి, వారి సంపాదన కొరకు అమాయక యానాది ప్రజలను పీతల మాఫియా వారి చాపల చెరువుల దగ్గర బందిలుగా పెట్టి పీతల వేట చేయిస్తున్న వారి పై క్రిమినల్ కేసులు పెట్టాలని, మంత్రులకు, సి.ఎం కి ఇతర ఉన్నత అధికారులకు అర్జీ ద్వారా తెలియజేసి ఉన్నామని తెలిపారు. ఈ కేసు విషయంలో తప్పు చేస్తున్న పోలీస్ అధికారులు, ఇతర అధికారుల పైన కూడా విచారణ జరపాలని, పితల మాపియా లీడర్స్ అరెస్ట్ చేసి యానాది బాధితులకు న్యాయం చేయాలని కోరారు. వారికి న్యాయం జరిగే వరకు వారికీ అండగా ఉంటాం అని హామీ ఇచ్చారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ ను, హోమ్ మినిస్టర్ అనితను బాధితులతో కలసి,వివరించి, పీతల మాఫియా వద్ద బందీలుగా ఉన్న యానాది కుటుంబాలకు విముక్తి కలిగించేంతవరకు పోరాడుతూ ఉంటామని తెలిపారు.కుదరవెల్లి వెంకటేశ్వర రావు, ఎస్ పరిశుద్ధ రావు, నంబూరి పద్మ, అగ్ని మచ్చ లంకయ్య, నక్క చంద్రకళ, జలద్రి, గోపి, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జిష్టుశ్రీను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో ములగా వెంకటేశ్వర రావు కుమార్తె జిష్ణు శ్రీ నూతన వస్త్రాలంకారణ కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు. మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి, బాపట్ల పట్టణ అధ్యక్షులు గొలపల శ్రీనివాసరావు, కంకటపాలెం తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తర్లుపాడు, మేజర్‌న్యూస్: జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో 1996–1997 సంవత్సరం పదవతరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం తర్లుపాడు జిల్లాపరిషత్ పాఠశాలలో సమ్మేళనం నిర్వహించారు. విద్యా జ్ఞానం నేర్పించిన ఉపాధ్యాయులు కొప్పరపు కృష్ణమూర్తి, జాగార్లపూడి కృష్ణ మూర్తి, యన్‌సి కృష్ణ రెడ్డి, యం.వెంకటయ్యలను పూలమాలతో శాలువతో సత్కరించారు. అనంతరం తమ బాల్య జ్ఞాపకాలను, తీపి గుర్తులను నెమరువేసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ వెన్నా రాజా రామ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు యం.సుధాకర్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డ్రాయింగ్ శిక్షణ తరగతులు



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: స్థానిక సుందరయ్య భవనంలో ప్రకాశం బాలోత్సవం వేసవి వినోదం కార్యక్రమంలో భాగంగా మూడవరోజు ఆదివారం డ్రాయింగ్ క్లాసును నిర్వహించారు. ఈ క్లాసులో జాతీయ జెండా వేయడం, కేకు బొమ్మ, గీయడం బాతు బొమ్మ, మామిడికాయ బొమ్మలు వేయడం పిల్లలకు నేర్పించారు. ఈ కార్యక్రమానికి రాధ టీచర్ పాల్గొని పిల్లలకు నేర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి ఎన్.మాలతి, మండల కోశాధికారి కే బుజ్జి, విద్యార్థులు టీ.పద్మ, అక్షయ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ఐలవరం పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండలం లోని ఐలవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో 1992–93 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం వీనుల విందుగా జరిగింది. ఈ వేడుకలో ప్రధానోపాధ్యాయులు మాచర్ల మోహనరావు తో పాటు అప్పటి ఉపాధ్యాయులు అయిన ఉమాదేవి,సుహాసిని, రామకోటేశ్వర రావు,శేషాద్రి మరియు శంకర రావు పాల్గొని పూర్వ విద్యార్థుల తో తమ గత కాలపు స్మృతులను పంచుకున్నారు.చందలూరి తాండవ కృష్ణ,మోపిదేవి సాంబశివ రావు వ్యాఖ్యాతలుగా వ్యవహారించిన ఈ కార్యక్రమం ఆసాంతం హృద్యంగా సాగింది. విందు వినోదాలతోపాటు తమ తమ 33 ఏళ్ల వృత్తి జీవితాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వైనాన్ని మిగిలిన అందరితో పంచుకున్నారు.కార్యక్రమం ఉదయం గం 11 ల నుండి సాయంత్రం గం 4ల వరకు పాఠశాల ఆవరణలో కొనసాగింది.

## డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జన్మదిన వేడుకలు

దొనకొండ, మేజర్‌న్యూస్: స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ నందు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాగులపాటి శివకోటేశ్వరరావు ఆధ్వర్యంలో దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపి ఒక్కరికి ఒక్కరు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వృత్తిలోనూ ఇటు రాజకీయ వృత్తిలోనూ ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సు కోరుకొనే మంచి మనస్సు ఉన్న నాయకురాలు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మన్నెం గాలయ్య, వడ్లమూడి వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, దుగ్గేంపూడి చెంచయ్య, విప్పర్ల లక్ష్మీ నారాయణ, తోట వెంకటేశ్వర్లు, కొమ్మతోటి సుబ్బయ్య, తోహీద్, పోతిపోగు చెన్నయ్య, కమ్మ వెంకటనారాయణ, వడ్లమూడి చెన్నయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.